క్లుప్తంగా

'కేడీసీసీ' మేనేజర్‌గా పులిరాజు

శిరివెళ్ల: స్థానిక కేడీసీసీ బ్రాంచ్ మేనేజర్‌గా పులిరాజు బుధవారం నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న మేనేజర్ ఉశేన్‌బాషా ఆదోనికి బదిలీ కావడంతో ఈ నియామకం జరిగింది. ఈ బ్యాంక్ హెడ్ ఆఫీస్ నుంచి వచ్చారు.

హౌసింగ్ ఏఈగా నరసింహారావు

ఉయ్యాలవాడ : హౌసింగ్ ఏఈగా నరసింహరావు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏఈగా విధులు నిర్వహిస్తున్న నాగరాజు సాధారణ బదిలీల్లో భాగంగా ఆళ్లగడ్డకు బదిలీ అయ్యారు. బుధవారం స్థానిక హౌసింగ్ కార్యాలయంలో విధుల్లో చేరారు.

రక్తదానంతో పునర్జన్మ

నంద్యాల(న్యూటౌన్): రక్తదానంతో మరొకరికి పునర్జన్మనిచ్చినట్లేనని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పీఎస్సీ కేవీఎస్సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళ అన్నారు. బుధవారం స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ గంగన్న ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ బాలాజీ మాట్లాడారు.

విద్యారంగంలో రాష్ట్రానికి మొదటి స్థానం

నంద్యాల(న్యూటౌన్): దేశంలోనే విద్యారంగంలో ఏపీ మొదటి స్థానంలో ఉందని వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం నంద్యాల జిల్లా అధ్యక్షుడు సురేష్ యాదవ్, ఉమ్మడి జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ సాయిరాంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం బాలికల ఉన్నత పాఠశాలలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి విద్యార్థులు క్షీరాభిషేకం చేశారు. విద్యారంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.63వేల కోట్లు ఖర్చు చేస్తుందని చెప్పారు. పేదలకు విద్య దూరం కాకూడదని వివిధ పథకాలు అందజేస్తున్నారని వివరించారు. సలాం, సంపత్, వెంకటేష్, రంగ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దారు

రుద్రవరం: మండల తహసీల్దారుగా టి.రవీంద్ర ప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వర్తించిన వెంకటశివ పదోన్నతిపై వెళ్లారు. నిన్నటి వరకు ఆళ్లగడ్డ తహసీల్దారుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం ఆళ్లగడ్డ తాలూకా ఎన్నికల డిప్యూటీ తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న రవీంద్ర ప్రసాద్‌కు రుద్రవరం తహసీల్దారుగా అదనపు బాధ్యతలు అప్పగించడంతో విధుల్లో చేరారు.

గ్యాస్ లీకై..గుడిసె దగ్ధం

చాగలమర్రి: డి.వనిపెంట గ్రామ మజరా గ్రామమైన ఒంటి గుడిసె తండాలో బుధ వారం ప్రమాద వశాత్తు గ్యాస్ సిలిండర్ లీకై గుడి సె దగ్ధమైంది.తండాకు చెందిన దేవి బాయి ఉదయం పొలం పనులకు వెళ్లేందుకు వంట వండుకోవటానికిసిద్ధపడుతుండగా అకస్మాత్తుగా గ్యాస్ సిలిండరు లీకై క్షణాల్లో మంటలు చెలరేగి గుడిసె మొత్తం వ్యాపించాయి. దీంతో ఇంట్లో ఉన్న సామగ్రి, నిత్యావసర వస్తువులు కాలిపోయాయి.

పేదలకు వరం 'జగనన్న విద్యా కానుక'



విద్యార్థులకు కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

రుద్రవరం: రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న జగనన్న విద్యా కానుక పేదలకు వరమని ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ గంధం రాఘవరెడ్డి అన్నారు. స్థానిక కన్యకా పరమేశ్వరీ జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు కానుక కిట్లను పంపిణీ చేశారు. ఎంపీపీ బాలస్వామి, పీఎంసీ చైర్మన్ లింగం బ్రహ్మయ్య, నాయకులు దేవగుడి జాకీర్,బైరి బ్రహ్మం పాల్గొన్నారు.

దీబగుంట్లలో..



కిట్లను పంపిణీ చేస్తున్న పీపీ నాగిరెడ్డి

గోస్పాడు: ప్రభుత్వం అందజేసిన జగనన్న విద్యాకానుక కిట్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మార్క్‌ఫెడ్ రాష్ట్ర చైర్మన్ పీపీ నాగిరెడ్డి అన్నారు. మండలంలోని దీబగుంట్ల హైస్కూల్‌లో ఎంఈఓ అబ్దుల్‌కరీం ఆధ్వర్యంలో బుధవారం విద్యాకానుక కిట్లను విద్యార్థులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల విద్య కోసం ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు పాఠశాలలను అన్ని విధాలుగా తీర్చిదిద్దిందని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. హెచ్ఎం నాగలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యపై అవగాహన

దొర్నిపాడు: పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాల ఆవశ్యకతపై అవగాన కల్పించడానికి భాగీదారీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రభాకరమ్మ తెలిపారు. బుధవారం స్థానిక 1,2,3,4,5, బుర్రారెడ్డిపల్లె, కొండాపురం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ర్యాలీ నిర్వహించారు.

దిశ యాప్‌తో ప్రయోజనాలు

చాగలమర్రి: దిశ యాప్ ద్వారా ఆపత్కాలంలో మహిళలకు అండగా నిలుస్తుందని ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకోవాలని పోలీసులు తెలిపారు. స్థానిక పాత హైవే సమీపంలో ఉన్న పెట్రోల్ బంకు వద్ద, ముత్యాలపాడు బస్టాండు సెంటర్‌లో, నాలుగు తేన్ల జాతీయ రహదారి వద్ద ఉన్న టోల్ ప్లాజా వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు.

ట్రాన్స్‌కో ఈఈ ప్రభాకర్

నంద్యాల(అర్బన్): నంద్యాల ట్రాన్స్‌కో ఈఈగా ప్రభాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఈఈ రమణ మూర్తి ఉరువకొండకు బదిలీ అయ్యారు. ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

నడిచే సంజీవని..పశు అంబులెన్స్

- సత్ఫలితాలనిస్తున్న వైఎస్సార్ సంచార పశువైద్య సేవలు
- 1962కు ఫోన్ చేస్తే పశువు వద్దకే సంచార వాహనం
- అత్యాధునిక సౌకర్యాలతో కదిలొస్తున్న నడిచే వైద్యాలయం
- ఇప్పటి వరకు 13,917 మూగజీవులకు చికిత్సలు
- ప్రాంతీయ, జిల్లా ఆస్పత్రులకు అనుసంధానంతో నాణ్యమైన సేవలు

నంద్యాల (సెంట్రల్): ఒకప్పుడు పశువులకు అనారోగ్యం, కృత్రిమ గర్భధారణ సహా పలు సేవల కోసం వ్యయ ప్రయాసల కోర్చి కి.మీ.దూరం తోలుకెళ్లి వైద్యం చేయించుకోవాల్సిన దుస్థితి ఉండేది. దీంతో సరైన సమయానికి సేవలందక నష్టం జరిగేది. ప్రాథమిక చికిత్సకు సైతం దగ్గర్లోని పశువైద్యశాలకో, గ్రామీణ పశు ఆరోగ్య కేంద్రాలకు వెళ్లక తప్పేది కాదు. ఈ సమస్యలకు పరిష్కారంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆలోచనలో నుంచి పుట్టుకొచ్చిందే వైఎస్సార్ సంచార పశు వైద్యం. విలువైన పశుసంతతికి అవసరమైన అన్ని రకాల అత్యాధునిక వైద్య పరికరాలతో నిండిన ఈ వాహనాలు 1962 నంబరుకు ఫోన్ చేస్తే చాలు ఎంత మారుమూల గ్రామమైన త్వరగా చేరుకుని వైద్యం అందజేస్తున్నాయి. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం అదే వాహనంలో ఆసుపత్రికి తరలించి చికిత్స అనంతరం తిరిగి సొంత ప్రాంతానికి ఉచితంగా చేరుస్తాయి.

జిల్లా వ్యాప్తంగా విస్తృత సేవలు

వ్యవసాయ అనుబంధ రంగమైన పాడిపరిశ్రమ అన్నదాతకు ఆదరువు. దీంతో విలువైన పశుసంతతి యాజమాన్యంలో వైద్యసేవల పాత్ర ఎంతో కీలకమైంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని సీఎం జగన్ మే 19 2022న వైఎస్సార్ సంచార పశు వైద్య సేవలను ప్రారంభించారు. ఇందులో భాగంగా రెండు విడతల్లో జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి రెండు చొప్పున సంచార అంబులెన్స్‌లను కేటాయించారు. ప్రస్తుతం 14 వాహనాలు జిల్లావ్యాప్తంగా విస్తృత సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నాయి. మొత్తం 15 ప్రాంతీయ పశువైద్య శాలలు, 74 వెటర్నరీ డిస్పెన్సరీలు, 99 గ్రామీణ పశువైద్య కేంద్రాల సిబ్బంది వీటికి అనుసంధానమై పనిచేస్తున్నారు. దీంతో సమస్య ఎక్కడ ఉన్నా ఫోన్ కొట్టగానే నిర్దేశించిన సమయంలో వాహనం అక్కడకు చేరుకుంటోంది.

సత్ఫలితాలనిస్తున్న సేవలు..

జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 13,917 కేసుల విషయమై కాల్స్ రాగా పలు రకాల వైద్యసేవల్ని అందించారు. వీటిలో 3,210 శస్త్ర చికిత్సలు కావటం విశేషం. అంతే కాకుండా 646 గర్భకోశ వ్యాధి చికిత్సలు, 9,923 సాధారణ సేవలతో పాటు 154 కృత్రిమ గర్భధారణ చికిత్సల్ని వేగంగా నిర్వహించారు. వీటితో పాటు సీజనల్ వ్యాధులు, ఇతర రుగ్మతలకు సంబంధించి టీకాలు విధిగా వేస్తున్నారు. అవసరమైన వాటికి మందులు అందజేస్తున్నారు. ముఖ్యంగా మారుమూల గ్రామాలు, తండాలకు సైతం చేరుకుంటూ ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేరుస్తున్నారు.

అంబులెన్స్‌లో సౌకర్యాలు..

- ఒక పశువైద్యుడు, వెటర్నరీ డిప్లొమా చేసిన సహాయకుడు, డ్రైవర్ కమ్ అటెండర్ ఉంటారు.
- 20 రకాల పేడ సంబంధిత పరీక్షలు, 15 రకాల రక్తపరీక్షలు చేసేందుకు మైక్రోస్కోప్‌తో కూడిన చిన్న ప్రయోగశాల
- అన్ని రకాల వ్యాక్సిన్లు, మందులతో పాటు పశువును వాహనంలోకి ఎక్కించేందుకు హైడ్రాలిక్ సౌకర్యం
- ప్రాథమిక వైద్యసేవలతో పాటు సన్నజీవాలు, పెంపుడు జంతువులు, పక్షులకు శస్త్ర చికిత్సలు చేసేందుకు ఏర్పాట్లు
- అవసరమైతే హైడ్రాలిక్ లిఫ్ట్ సౌకర్యంతో పశువును వాహనంలోకి ఎక్కించి సర్జరీ చేసే సౌలభ్యం

గేదెను కాపాడారు



మాది గడివేముల మండలం బూజనూరు గ్రామం. నాకున్న 12 గేదెల్లో 6 నెలల క్రితం ఒకటి జీర్ణకోశ సమస్యలతో బాధపడుతుండేది. వ్యాధి తీవ్రం కావడంతో మరణిస్తుందనుకున్నాం. చివరి సమయంలో స్నేహితుల సలహా మేరకు చివరి ఆశగా 1962 నంబర్‌కు కాల్ చేశాను. గంట సమయం తరువాత వచ్చి బర్రెను పరిశీలించి వైద్యం చేసి మందులిచ్చారు. 4 గంటలకు బర్రెకు కొంత ఉపశమనం లభించింది. 20 రోజుల్లో పూర్తిగా కోలుకుని గండం నుంచి గట్టెక్కింది. సంచార పశు వైద్య సిబ్బందికి రుణపడి ఉంటాం.

– గురునాథరెడ్డి, పాడిరైతు,



జబ్బు పడిన పశువును హైడ్రాలిక్ ద్వారా వాహనంలోకి ఎక్కిస్తున్న సిబ్బంది



పెద్దకొట్టాలలో ఈత సమస్య ఎదుర్కొంటున్న పశువుకు సెలైన్ ఎక్కిస్తూ తరలిస్తున్న దృశ్యం

అత్యవసర సమయాల్లో ఫోన్ చేయాల్సిన నంబర్ 1962

ఇప్పటి వరకు పశుపోషకుల నుంచి వచ్చిన కాల్స్ సంఖ్య	-13,917
జిల్లా వ్యాపంగా ఉండే వాహనాలు	-14
15 ప్రాంతీయ పశువైద్య శాలలు, 74 వెటర్నరీ డిస్పెన్సరీలు, 99 గ్రామీణ పశువైద్య కేంద్రాల సిబ్బంది పనిచేస్తున్నారు	
ఇప్పటి వరకు వైద్యం చేసిన పశువుల సంఖ్య	-13,917
వీటిలో మొత్తం శస్త్ర చికిత్సలు	- 3210
గర్భకోశ వ్యాధి చికిత్సలు	- 646
సాధారణ సేవలు	-9923

మానవ వైద్యంతో సమానంగా పశువైద్యం



వైఎస్సార్ సంచార పశు వైద్య సేవలు ఓ విప్లవాత్మకమైన ముందడుగు. రోగాలు, ప్రమాదాల సమయంలో మనుషులకు ఏ రకంగా వైద్యం అందుతుందో, అంతేస్థాయి చికిత్సలు వీటి ద్వారా అందుబాటులోకి వచ్చాయి. పరిస్థితి విషమించిన సమయంలో ఎటువంటి రవాణా రుసుము తీసుకోకుండా దారి వెంట చికిత్స చేసుకుంటూ పెద్దాసుపత్రులకు చేరవేసి విలువైన పశుసంపదను కాపాడుతున్నాం.

– వెంకటసుబ్బారెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి, (ఇన్‌చార్జ్)నంద్యాల జిల్లా

నోటీస్ బోర్డు

అడ్మిషన్లు ప్రారంభం

శిరివెళ్ల: యర్రగుంట్ల జీటీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆన్‌లైన్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ బుధవారం తెలిపారు. ప్రథమ సంవత్సరం అడ్మిషన్లకు గాను ఇంటర్ టీసీ, మార్కుల జాబితా, ఫొటో, రూ. 2 వందల అడ్మిషన్ ఫీజ్‌తో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. బీఎస్సీ ఇంగ్లిష్ మీడియం, బీఏ తెలుగు, ఇంగ్లిష్ మీడియం ,బీకాం ఇంగ్లిష్ మీడియం కోర్సులు ఉన్నాయని చెప్పారు.

ఓటరు జాబితా సవరణ త్వరగా చేపట్టండి



మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్

నంద్యాల: ఓటర్ల జాబితా సవరణలో ఫారం 6, 7, 8 లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న 1,832 దరఖాస్తులను త్వరగా విచారించి ఓటర్ల జాబితాలో నమోదు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ల జాబితా సవరణ, రెవెన్యూ అంశాలపై జాయింట్ కలెక్టర్ నిశాంతితో కలిసి సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ క్లెయిమ్స్‌ను త్వరగా పూర్తి చేయాలని తహసీల్దార్లకు సూచించారు. ఓటర్లను సుమోటోగా తొలగించకుండా క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ చేసి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పోలింగ్ స్టేషన్ల మార్పు తదితర అంశాలపై కూడా దృష్టి సారించాలన్నారు. డీఆర్‌ఓ పుల్లయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటశివ, ఎన్నికల సూపరింటెండెంట్ శివరాముడు తదితరులు పాల్గొన్నారు.

చిరుత కలకలం



పశువుల కాపరులతో మాట్లాడుతున్న అటవీ అధికారులు

రుద్రవరం: మండల కేంద్రం సమీపంలోని దొర్నిలక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసరాల్లో చిరుత సంచారం పశువుల కాపర్లు, రైతుల్లో కలకలం రేపింది. ఉదయాన్నే కాపర్లు పశువులను మేపుకునేందుకు దొర్ని వైపు వెళ్లారు. అక్కడ చిరుత పాద ముద్రలను గమనించి వెంటనే అటవీ అధికారులకు సమాచారం అందించారు. రేంజి అధికారి శ్రీపతినాయుడు, ఫారెస్టర్ నాగరాజు సిబ్బందితో వెళ్లి పశువుల కాపర్లతో వివరాలు సేకరించారు. వారు సూచించిన దిశగా వెళ్లి చిరుత పాద ముద్రలను గమనించారు. చిరుత పొలాల వైపు వచ్చి తిరిగి అడవి లోపలికి వెళ్లిందని అప్రమత్తంగా ఉండాలని రేంజి అధికారి సూచించారు.

విద్యారంగానికి పెద్దపీట



ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గంగుల

ఆళ్లగడ్డ: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్యే చొరవతో దాతల సహకారంతో కళాశాలలో అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌ను బుధవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ల్యాబ్‌ను ప్రారంభించారు. ప్రిన్సిపాల్ శివారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

రెగ్యులర్ చేయాలి : కాంట్రాక్ట్ అధ్యాపకులందరినీ ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఒప్పంద అధ్యాపకులు కోరారు. కాంట్రాక్ట్ అధ్యాపకులు అబ్దుల్ జబ్బార్, రఫీ, చెన్నుడు, నరసింహులు రాజగోపాల్ తదితరులు బుధవారం ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డికి స్థానిక పార్టీ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కాంట్రాక్టు క్రమబద్ధీకరణ విషయంలో ఐదేళ్ల నిబంధనను తొలగించాలన్నారు. ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీనిచ్చారు.

చిరుధాన్యాలతో ప్రయోజనాలు

నంద్యాల(రూరల్): చిరుధాన్యాలతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని, నంద్యాల సహాయ సంచాలకులు డి.రాశేఖర్ తెలిపారు. మంగళవారం మండంలోని కానాల-2 రైతు భరోసా కేంద్రంలో ఏఓ ప్రసాదరావు, ఆధ్వర్యంలో నంద్యాల మండలంలో 20 రైతు భరోసా కేంద్రాల సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగా గత సంవత్సరం ప్రగతిని, ఈ సంవత్సరం లక్ష్యాలను వివరించారు. ప్రతి ఆర్బీకేలో 20 మెట్రిక్ టన్నులు ఎరు వులు ప్రీ పొజిషన్ చేసుకోవాలన్నారు. ఏఓ మాట్లాడుతూ ప్రతి ఆర్బీకే నుంచి 25 మట్టి నమూనాలను సేకరించి మట్టి పరీక్షా కేంద్రానికి పంపి ఫలితాలు వచ్చిన తరువాత రైతులకు ఎరువుల వాడకం పై అవగాహన కల్పించాలని సూచించారు.

విద్యుత్ షాక్‌తో ఇద్దరికి గాయాలు

రుద్రవరం: మండలంలోని నర్సాపురం గ్రామ సమీపంలో బుధవారం విద్యుత్ షాక్‌తో ఇద్దరు గాయపడ్డారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామ సమీపంలోని పొలాల్లో కూలీ పనులు చేసేందుకు ఆలమూరుకు చెందిన రామలక్ష్మి, సిద్దయ్య వెళ్లారు. పనులు చేసే సమయంలో ఇదివరకే గాలికి తెగి పడిన విద్యుత్ తీగలు తగలడంతో షాక్‌కు గురయ్యారు. దీంతో వారు గాయపడగా తోటి కూలీలు చికిత్స నిమిత్తం ముం దుగా ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్సల అనంతరం మెరుగైన చికిత్స కోసం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ విషయంపై ట్రాన్స్‌కో ఏఈ రాఘురెడ్డిని వివరణ కోరగా.. గాలి వానకు ఇదివరకే తిద్యుత్ తీగలు తెగి పడ్డాయన్నారు. విషయం తెలుసుకొని వాటిని సరి చేసేందుకు బుధవారం పొలం వద్దకు వెళ్లామని, స్తంభం కూడా దెబ్బతినడంతో బురద ఉండటంతో కొత్త స్తంభం ఏర్పాటు చేసుందుకు వీలు కాలేదన్నారు. ఒక్క రోజు వరకు ఇక్కడ పనులు చేపట్టరాదని పొలం యజమానులకు సూచించామని, అయితే వారు తమ మాటలను లెక్కచేయకుండా పనులు చేపట్టడంతో ప్రమాదం చోటుచేసుకుందని చెప్పారు.

గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



మాట్లాడుతున్న ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ

ఉయ్యాలవాడ : గ్రామాల అభివృద్ధిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని, అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలని ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ సూచించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీఓ ఉమామహేశ్వర రావు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. వ్యవసాయం, విద్య, వైద్య, ఆరోగ్యం, పశు వైద్యం, విద్యుత్, తాగునీరు, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, ఉపాధి, పొదుపు, హౌసింగ్, ఐసీడీఎస్, ఆర్‌టీసీ, ఉద్యానవన శాఖల అధికారులు ప్రగతి నివేదికలను సభకు వివరించారు. ఎంఈఓ అనురాధ మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలల్లో 2,183 మంది విద్యార్థులకు జగనన్న విద్యా కానుకలను అందజేశామన్నారు. పంచాయతీ రాజ్ ఏఈ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్లు, సచివాలయాలు, ఆర్‌బీకేలు, హెల్త్ సెంటర్ల భవన నిర్మాణాలు సర్పంచ్‌లు వేగవంతం చేయాలని కోరారు. ఆర్అండ్‌బీ డీఈ సునీల్‌రెడ్డి మాట్లాడుతూ నాడు నేడు కింద రూ. 60 లక్షలు వ్యయం చేసి పెద్ద యమ్మనూరు, మాయలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మరమ్మతులు పూర్తి చేశామన్నారు. ఉయ్యాలవాడలో రూ.1.85 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం సముదాయం పనులు ఆగస్టు నెలాఖరుకు పూర్తి చేస్తామని చెప్పారు. ఇంజేడు గ్రామ సమీపంలో కుందరవాగుపై నూతన వంతెన నిర్మాణానికి రూ. 5.50 కోట్లు మంజూరయ్యాయి, టెండర్ ప్రక్రియ పూర్తి కాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. నర్సిపల్లె, హరివరం గ్రామ సర్పంచ్‌లు పల్లె గురుప్రసాద్‌రెడ్డి, నడిపెన్నలు మాట్లాడుతూ గ్రామం నుంచి ఉయ్యాలవాడ మోడల్ స్కూల్‌కు 30 మందికి పైగా విద్యార్థులు వెళ్తున్నారనిబస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఎంపీటీసీ సభ్యులు కపురం శివమ్మ, జగదీశ్వరి, గగ్గెర వెంకటేశ్వర్లు, కోఆప్షన్ మెంబర్ అమీర్ అహమ్మద్, ఏఓ రాజేంద్ర కుమార్, ఉద్యానవన శాఖ అధికారిణి ధరిణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దీప్తి పాల్గొన్నారు.

ఆదర్శ పాలనలో ప్రజలు సంతోషం



అందిన పథకాలను చదివి వినిపిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

నంద్యాల(రూరల్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చాపిరేవుల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో అందించిన సంక్షేమ పథకాలు వివరించారు. ఆయన మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డేనన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలు చూసి ఓర్వలేక టీడీపీ నేతలు దుష్ప్రచారాలు చేస్తున్నారని, అయినా వారి మాటలను ప్రజలు న మ్మడానికి సిద్ధంగా లేరన్నారు. అనంతరం చాపిరేవుల గ్రామ సమీపంలో జగనన్న కాలనీని ఎమ్మెల్యే పరిశీలించి గృహనిర్మాణాలపై అధికారులతో మా ట్లాడారు.కార్యక్రమంలో నంద్యాల మార్కెట్‌యార్డు చైర్మెన్ మహేశ్వర రెడ్డి, ఎంపీపీ శెట్టిప్రభాకర్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పురుషోత్తమరెడ్డి, బసవేశ్వరరెడ్డి, ఎంపీడీఓ సుగుణశ్రీ, సర్పంచ్ దేవి, ఎంపీటీసీ రత్నమ్మ,నాయకులు బిజ్జల శేఖర్‌రెడ్డి, బాలారెడ్డి, మల్లికార్జునరెడ్డి, శివారెడ్డి, రామసుబ్బన్న పాల్గొన్నారు.

నంద్యాల: అవినీతి రహిత పాలనే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదర్శకంగా పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే శిల్పారవి పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడమే ఇందుకు నిదర్శనమన్నారు. బుధవారం పట్టణంలోని 9వార్డులో కౌన్సిలర్ నాగమ్మతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, వార్డు ఇన్‌చార్జ్ దండెసుధాకర్, కో ఆప్షన్ సభ్యుడు పడకండ్ల సుబ్రహ్మణ్యం, నాయకులు ఆర్ల వెంకటస్వామి, సిద్ధం శివరాం, దండె శ్రీనివాసులు, అమీర్, గన్నిబ్యాగ్స్ షేక్షా పాల్గొన్నారు.



బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

అభివృద్ధి ప్రణాళికపై సమీక్ష

రుద్రవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓమధుసూధనరెడ్డి బుధవారం మండల స్థా యి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది ,పంచాయతీ కార్యదర్శులతో అభివృద్ధి ప్రణాళికపై సమీక్ష నిర్వహించారు. 2023-24 సంవత్సరానికి గాను గ్రామ పంచా యతీ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీఓ సూచించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కా రానికి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

మట్టి సేకరణపై అవగాహన

చాగలమర్రి: స్థానిక ఆర్బీకే-2లో మండల వ్యవసాయాధికారి రంగ నేతాజీ ఆధ్వర్యంలో బుధవారం ఏఈఓలు, వీఏఏలు,వీహెచ్ఏలకు మట్టి నమూనా సేకరణపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఏఓ మాట్లాడుతూ మట్టి నమూనాలు సేకరించడం , నమోదు చేయడంపై అవగాహన కల్పించారు.

ఎంసెట్, నీట్‌లో ప్రతిభ



గౌరిప్రియ

రుద్రవరం: మండంలోని ఎల్లావత్తుల గ్రామానికి చెందిన యాదగిరి గౌరిప్రియ ఏపీ ఎంసెట్‌లో అగ్రికల్చర్ విభాగంలో సత్తా చాటింది. రాష్ట్రవ్యాప్తంగా 149 ర్యాంక్ సాధించింది. అలాగే నీట్ ఫలితాల్లో ఆలిండియా స్థాయిలో 4,995 ర్యాంకు సాధించింది.

సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం

నంద్యాల: ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా శిల్పా సహకార్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఆపే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం టౌణంలోని టెక్కే మార్కెట్ యార్డ్‌లో శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో శిల్పా మహిళా సహకార్‌లో సభ్యత్వం ఉన్న 252 మంది మహిళలకు రూ.34.4 లక్షలు చెక్కులను అందజేశారు.

రక్తదానంతో ప్రాణాదానం

నంద్యాల(న్యూటౌన్): రక్తదానం ఎంతో మంది ప్రాణాలను కాపాడుతుందని డాక్టర్ రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 40 మంది ఎన్‌సీసీ విద్యార్థులు రక్తదానం చేశారు.

శిరివెళ్ల: రక్త దాతలు ప్రాణదాతలని వక్ఫ్‌బోర్డు జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు బీ.అబ్దుల్ సలాం, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నజీర్ అన్నారు. ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.

కేసు నమోదు

దొర్నిపాడు: నకిలీ విత్తనాలు అమ్ముతున్న ఓ వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తిరుపాల్ బుధవారం తెలిపారు. మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన అంజనేయులు నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నాడని మండల వ్యవసాయాధికారి రాజేంద్రకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు. 72 కిలోల పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకొని ఆర్బీకేలో భద్రపరిచినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గోస్పాడు: విషజ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లెల్ల వైద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని జిల్లెల్ల గ్రామంలో ప్రపంచ మలేరియా మాసోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో ఏకాదశి వేడుకలు

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని చిత్తలూరి వీధిలోని శ్రీకృష్ణ భజన మందిరంలో బుధవారం యోగిని ఏకాదశి వేడుకలను పురస్కరించుకొని భక్తులు భక్తిశ్రద్ధతో నిర్వహించారు. వేదపండితులు సుధీంద్రాచార్యులు ఉదయాన్నే శ్రీకృష్ణ భగవానుడి మూల విరాట్‌కు సుప్రభాత సేవ,పంచామృతాభిషేకం, స్నపన తిరుమంజన సేవ నిర్వహించి తులసీ మాల, పట్టు వస్త్రాలతో అలంకరించారు.

పాఠశాలకు విరాళం

దొర్నిపాడు: చాకరాజువేముల ఎంపీపీఎస్(స్పెషల్) పాఠశాలకు ఇద్దరు దాతలు రూ.10వేలు విరాళంగా అందజేశారని హెచ్ఎం అమరేశ్వరప్ప బుధవారం తెలిపారు. కర్నూలు చెందిన గోవర్ధనగిరి సుస్మిత (ఐటీ మేనేజర్), రూ.5వేలు, నందికోట్కూరుకు చెందిన సాపూరి శ్రీహర్ష (సాఫ్ట్‌వేర్ ఇంజనీర్) రూ.5వేలను విరాళంగా ఇచ్చినట్లు చెప్పారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు కొనివ్వాలని కోరినట్లు చెప్పారు.

ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దు

రుద్రవరం: తెలిసీ తెలియని పనులు చేయడానికి పూనుకుని ప్రమాదాలను కొనితెచ్చుకోవద్దని విద్యుత్ ఏడీ సుబ్రహ్మణ్యం సూచించారు. మండలంలోని ఆలమూరు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రైతులతో సమావేశం నిర్వహించారు. ఏడీ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు ఉంటే తమ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అలా కాకుండా ట్రాన్స్ ఫార్మర్లు, బోరు మోటార్ల వద్ద సొంతంగా పనులు చేసుకొని ప్రమాదాల బారిన పడవద్దన్నారు. వ్యవసాయ రంగానికి పగటి పూటే 9 గంటల విద్యుత్ సరఫరా చేయాలని రైతులు కోరగా, పరిశీలిస్తామని చెప్పారు. ఏఈ రాఘవరెడ్డి,ఎంపీటీసీ రామచంద్రారెడ్డి,రైతులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ



ఆళ్లగడ్డ: పట్టణంలోని ఎరువుల దుకాణాలను విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీ చేశారని ఏఓ కిశోర్‌కుమార్‌రెడ్డి బుధవారం తెలిపారు. భాగ్యలక్ష్మి ఫర్టిలైజర్స్, ఏసీఎస్ఆర్, విజలక్ష్మి ట్రేడింగ్ కంపెనీ షాపులను తనిఖీ చేసి స్టాక్, బిల్లు రికార్డులను పరిశీలించారు. కొన్ని రికార్డులు సరిగ్గా లేనందున రూ.2,53,553 విలువగల పురుగు మందు అమ్మకాలకు స్టాప్ సేల్ జారీ చేసినట్లు చెప్పారు. ఏఈఓ శ్రీధర్ ఉన్నారు.